Fri, 29 Nov-19; Sakshi - Hyderabad; Size : 196 sq.cm.; Circulation:313771;
Page : 12

# జనవరి కల్లా ఇన్-ఫ్లయిట్ డేటా సేవలు: నెల్కో

**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణికులకు ఇంటర్నెట్ సర్వీసులు అందించే దిశగా ఇన్–ఫ్లయిట్ డేటా కనెక్టివిటీ సేవలను జనవరి కల్లా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని టాటా గ్రూప్ సంస్థ నెల్కో ఎండీ పి.జె. నాథ్ తెలిపారు. అయితే, ఇందుకోసం ఏ విమానయాన సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నదీ, టారిఫ్‌లు ఎంత ఉండబోతున్నదీ వెల్లడించలేదు. పలు ఎయిర్‌లైన్స్‌తో భాగస్వామ్యాలు ఉంటాయని మాత్రం చెప్పారు. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం నిర్వహించిన ఇండియా శాట్‌కామ్ 2019 సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాలు వివరించారు. ఇన్–ఫ్లయిట్, మేరీటైమ్ కనెక్టివిటీ (ఐఎఫ్‌ఎంసీ) సేవలు




అందించేందుకు నెల్కో ఈ ఏడాది మార్చిలో టెలికం శాఖ నుంచి లైసెన్సు పొందింది. సెప్టెంబర్‌లోనే నౌకల్లో డేటా సేవలు ప్రారంభించింది. పదేళ్ల వ్యవధి ఉండే ఐఎఫ్‌ఎంసీ లైసెన్సుకు వార్షికంగా రూ.1 ఫీజు కట్టాల్సి ఉంటుంది. సదరు సేవల ద్వారా ఆర్జించే ఆదాయం బట్టి లైసెన్సు ఫీజు, స్పెక్ట్రం చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.